చర్ల: ఉట్టికొడుతున్న యువకులు, అశ్వారావుపేట టౌన్:శ్రీ కృష్ణుడికి పూజలు.. అశ్వారావుపేట టౌన్: రాధాకృష్ణుల వేషధారణతో.., బూర్గంపహాడ్(భద్రాచలం): గోపికలు, కృష్ణుల వేషధారణలో చిన్నారులు, సారపాక: బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు

అశ్వారావుపేట టౌన్: ఉట్టి కొట్టే వేడుక

ఇంటింటా చిన్ని కృష్ణులు

భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇంటింటా చిన్ని కృష్ణులు, గోపికలు సందడి చేశారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలు వేసి మురిసిపోయారు. భక్తులు తెల్లవారుజామునే స్నానాలు ఆచరించి, తమ గృహాలకు మామిడితోరణాలు కట్టారు. శ్రీకృష్ణ మందిరానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. అనంతరం పలు ఆలయాల బాధ్యులు కూడా తమ ఆలయాల వద్ద సాయంత్రం వేళ ఉట్టికొట్టే వేడుకలను నిర్వహించారు. యువతీ, యువకులు, చిన్నారులు సంబురాల్లో మునిగిపోయారు. ఈ వేడుకల్లో భక్తులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే, పాఠశాలలకు వరుస సెలవులు రావడంతో ఇంట్లోనే చిన్నారులను ముస్తాబు చేసి వేడుకలను జరుపుకున్నారు. భద్రాచలంలో రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఉట్ల పండుగను ఆకట్టుకుంది.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 26:

జూలూరుపాడు: కాకర్ల సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో..

చర్ల, సారపాక, అశ్వారావుపేట, అశ్వారావుపేట టౌన్, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం టౌన్‌లో గోపికలు, కృష్ణుల వేషధారణలో చిన్నారులు..

అశ్వారావుపేట రూరల్: కృష్ణాలయంలో.., అన్నపురెడ్డిపల్లి: గోవులకు పూజలు, చండ్రుగొండ: వేణుగోపాల స్వామి ఆలయంలో.., ఇల్లెందు రూరల్: వేడుకల్లో పాల్గొన్న భక్తులు, దుమ్ముగూడెం: ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువతీ, యువకులు

కొత్తగూడెం టౌన్: గోపికలతో కృష్ణుడు, కరకగూడెం: కల్యలనాగారం అంగన్‌వాడీ కేంద్రంలో.. , బూర్గంపహాడ్(భద్రాచలం):శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఆర్డీవో దామోదర్‌రావు, బూర్గంపహాడ్(భద్రాచలం)వేణుగోపాలస్వామి ఆలయం వద్ద..

అశ్వారావుపేట, టేకులపల్లి, కొత్తగూడెంటౌన్‌లో గోపికలు, కృష్ణుల వేషధారణలో చిన్నారులు.. చండ్రుగొండ: పోకలగూడెం ఆలయంలో.., ఇల్లెందు రూరల్: పూజల్లో పాల్గొన్న భక్తులు

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పాల్వంచ, ఆగస్టు 26: జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. పాల్వంచలో ప్రెస్‌క్లబ్ నూతన భవనాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి ముందుకొచ్చిన శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల సురేష్‌రెడ్డిని అభినందించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, టీఎస్ జెన్‌కో ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ సీఈ శ్రీనివాసులు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల కొండలరావు, సుభాని పాల్గొన్నారు. మంత్రికి ఆయా సంఘాల నాయకులు సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చారు.

బొమ్మనపల్లి-శంభునిగూడెం బ్రిడ్జికి 30న శంకుస్థాపన

టేకులపల్లి, ఆగస్టు 26: మండలంలోని గొల్లపల్లి పంచాయతీలోగల బొమ్మనపల్లి-శంభునిగూడెం రోడ్డులో చంద్రుతండా సమీపంలో ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. దీని స్థానంలో కొత్తది నిర్మించేందుకు రూ.40లక్షలు మంజూరయ్యాయి. దీనిని పీఆర్ ఏఈ నవీన్‌కుమార్ సోమవారం పరిశీలించారు. కొత్త బ్రిడ్జికి ఈ నెల 30న రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మోరంపల్లిబంజర్‌లో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

సారపాక, ఆగస్టు 26: ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి మంజూరైన చెక్కులను సోమవారం మండలంలోని మోరంపల్లిబంజర్ సంతలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 34 మందికి రూ.14లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మోరంపల్లిబంజర్ పీహెచ్‌సీని ఆయన సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది 24 గంటలూ రోగులకు అందుబాటులో ఉండాలని, రోగులు ఆసుపత్రికి ఎప్పుడొచ్చినా వారికి పూర్తిస్థాయిలో వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, బత్తుల రామకొండారెడ్డి, వీరారెడ్డి, బాదం రమేశ్‌రెడ్డి, ఇంగువ రమేశ్, భజన సతీశ్, ప్రసాద్, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, ఎర్రన్న, మురళీకృష్ణ పాల్గొన్నారు.

స్టేడియంలో పనుల పరిశీలన

పరిశీలిస్తున్న జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, ఆగస్టు 26: సింగరేణి జేకే కాలనీ, 24 ఏరియా రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో జరుగుతున్న పనులను ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ సోమవారం పరిశీలించారు. రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్, ఫుట్‌బాల్ కోర్ట్, వాలీబాల్ కోర్ట్, క్రికెట్ పిచ్, జేకే కాలనీలో బాస్కెట్ బాల్ కోర్ట్, ఓపెన్ జిమ్, పార్క్ ఏర్పాటు పనులను పరిశీలించారు. శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 24 ఏరియాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. సింగరేణి పాఠశాలను సందర్శించారు. తరగతి గదులలో ఫ్యాన్లు , లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. సెక్యూరిటీ ఆఫీస్ వెనుక భాగంలోని గ్రౌండ్‌లో వాలీబాల్ కోర్ట్, లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు, ఎస్ఈ (వర్క్‌షాప్) నాగరాజు నాయక్, సివిల్ ఇంజినీర్ వెంకటేశం, సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనకు రావాలని మంత్రి పొంగులేటికి ఆహ్వానం

మంత్రి పొంగులేటిని ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 26: భద్రాచలంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో సేవ్ భద్రాద్రి కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్మించతలపెట్టిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని కమిటీ బాధ్యులు రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం కలిసి ఆహ్వానించారు. మంత్రిని కలిసిన వారిలో సేవ్ భద్రాద్రి కమిటీ అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్, కమిటీ బాధ్యులు చారుగుండ్ల శ్రీనివాస్, గాదె మాధవరెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి ఉన్నారు.

మదర్ థెరిసా జయంతి వేడుక

పాల్వంచ, ఆగస్టు 26: విశ్వమాత మదర్ థెరిసా 115వ జయంతిని కేటీపీఎస్ సీ గేట్ వద్ద ప్రాజెక్ట్ హాస్టల్‌లోని ఆమె విగ్రహం వద్ద కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవాసంస్థ సోమవారం నిర్వహించింది. థెరిసా విగ్రహానికి సంస్థ అధ్యక్షుడు శేఖర్‌బాబు పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సంస్థ సభ్యులు కటుకూరి వెంకటేశ్వర్లు, మహేష్, భిక్షపతి, గఫార్, జర్పుల సెట్‌రాం, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో వైద్య శిబిరాలు

దుమ్ముగూడెం: వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు సుభాష్

టేకులపల్లి, ఆగస్టు 26: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం వైద్య శిబిరాలను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆధ్వర్యంలో సులానగర్ పీహెచ్‌సీ సిబ్బంది నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగించారు. సిబ్బంది దేవా, చంద్రకళ, అమూల్య, రక్షణ, శైలజ, విజయ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సులోచన, రమాకుమారి, వెంకటరమణ, అరుణ, దేవి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 26: మండలంలోని రాజాపురం గ్రామంలో సోమవారం వైద్య శిబిరాన్ని ఎర్రగుంట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. జ్వర పీడితులను పరీక్షించి మందులు ఇచ్చారు.

వైట్‌నాగారంలో..

దుమ్ముగూడెం, ఆగస్టు 26: నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలోని వైట్‌నాగారం గ్రామంలో వైద్యులు సుభాష్ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే నిర్వహించారు. వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి జ్వరపీడితులకు డెంగీ, మలేరియా రక్తపరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం గ్రామంలో రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

నవరాత్రుల్లో డీజేలు నిషిద్ధం

డీజే నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు రూరల్, ఆగస్టు 26: గణేష్, దేవీ నవరాత్రుల్లో డీజేల వాడకాన్ని నిషేధించినట్లు డీఎస్పీ చంద్రభాను చెప్పారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో డీజే నిర్వాహకులతో సమావేశమయ్యారు. డీఎస్పీ మాట్లాడుతూ.. డీజే నిర్వాహకులు ఉత్సవ కమిటీల వద్ద ఎటువంటి అడ్వాన్స్ తీసుకోవద్దని చెప్పారు. డీజేలకు అనుమతి లేని కారణంగా ఉత్సవ కమిటీలకు ఎలాంటి మాట ఇవ్వరాదన్నారు. పోలీస్ శాఖ అనుమతి లేకుండా డీజేలను ఉత్సవ కమిటీలకు ఇచ్చినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మణుగూరు టౌన్, ఆగస్టు 26: మండలంలోని అశోక్‌నగర్, తొగ్గూడెం గ్రామాల్లో మండల వైద్యాధికారి శివకుమార్ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. జ్వరాలు, దగ్గు, జలుబులతో ఇబ్బందులు పడుతున్న వారిని ఆయన వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగి జ్వరాలపై సర్వే నిర్వహించారు. డిప్యూటీ ఆఫీస్ హెచ్ఈవో గొంది వెంకటేశ్వర్లు, హెచ్‌వీ జానకి, హెల్త్ అసిస్టెంట్ ఉమేశ్, సిబ్బంది హిమబిందు, వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు విజయలలిత, అనసూర్య, పార్వతి, 104శ్రీకాంత్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

నిత్యకల్యాణం జరిపిస్తున్న అర్చకులు

బూర్గంపహాడ్, ఆగస్టు 26: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

అభయాంజనేయస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

ఆలయ కమిటీ నూతన కార్యవర్గం

అశ్వాపురం, ఆగస్టు 26: మండల కేంద్రమైన అశ్వాపురంలోని చవిటిగూడెంలో గల శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తాడబోయిన వెంకటేశ్వర్లు, నూకల లింగయ్య, ఉపాధ్యక్షుడిగా బూతం వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శులుగా వలబోజు మురళీకృష్ణ, కోర్లకుంట శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా నక్కబోయిన పాపారావు, గాదె కేశవరెడ్డిని ఎన్నుకున్నారు.

రాంబాబు కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం చేస్తున్న పూర్వ విద్యార్థులు

అశ్వాపురం, ఆగస్టు 26: మండలంలోని చింతిర్యాల క్రాస్‌రోడ్‌కు చెందిన కొవ్వూరు రాంబాబు ఇటీవల మృతిచెందాడు. మృతుడు అశ్వాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వీపర్‌గా పనిచేసేవాడు. విషయం తెలుసుకున్న పాఠశాలలో 1985-86లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థి నంబూరు వెంకటేశ్వరరావు తన మిత్రులతో కలిసి రూ.11 వేలు సేకరించి సోమవారం రాంబాబు కుటుంబ సభ్యులకు అందజేశారు. రాంబాబు కుటుంబానికి ఏ ఇబ్బంది వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థి ప్రస్తుతం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నల్లగట్ల సత్యప్రకాష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కలుషిత ఆహారంతోనే అస్వస్థత

పాల్వంచ రూరల్, ఆగస్టు 26: మండలంలోని సూరారం కోయగుంపునకు చెందిన ఎనిమిదిమంది ఈ నెల 24న కలుషిత ఆహారం తిన్నందునే అస్వస్థులయ్యారని ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్కడి మంచి నీటిని, అస్వస్థులైన వారి శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపినట్లు, నివేదిక వచ్చినట్లు పేర్కొన్నారు. నీరు కలుషితం కాలేదని, కేవలం కలుషిత ఆహారం తిన్నందునే అస్వస్థులైనట్లు నివేదిక తెలిపిందని వెల్లడించారు. అస్వస్థులైన వారంతా కోలుకున్నట్లు తెలిపారు.

డాక్టర్ మౌమితకు నివాళి

నివాళులర్పిస్తున్న నాయకులు

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 26: పశ్చిమ బెంగాల్‌లో కామాంధుల అకృత్యానికి బలైన జూనియర్ డాక్టర్ మౌమితకు సీపీఐ-ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి కొత్తగూడెం రైటర్ బస్తీలోని ఇఫ్టూ కార్యాలయంలో సోమవారం ప్రగతిశీల మహిళా సంఘం, ఇఫ్టూ నాయకులు పూలమాలలు వేశారు. నాయకులు జె.సీతారామయ్య, అసినా బేగం, మోకాల్ల రమేష్, రాసుద్దీన్, ఆలీముద్దిన్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక

జూలూరుపాడు, ఆగస్టు 26: మాల మహానాడు మండల కమిటీని సోమవారం జూలూరుపాడులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా బుడిపుడి ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా బొగిళ్ళ రమేష్, ప్రధాన కార్యదర్శిగా పోతురాజు రామారావు, కన్వీనర్‌గా వల్లమల సామేల్, సభ్యులుగా మరికొందరు, యువజన విభాగం మండల అధ్యక్షుడిగా కల్లోజు దినేష్, ఉపాధ్యక్షుడిగా ఏపూరి రాము ఎన్నికయ్యారు.